నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 17, ఫిబ్రవరి 2024
పేజీలు: 04



# మేడారం సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి

తొర్రూర్ (నేటి ఫోకస్‌న్యూస్) -ఫిబ్రవరి 16:



**మేడారం సమ్మక్క** సారక్కగా ప్రసిద్ధి కెక్కిన కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి హనుమాడ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి శుక్రవారం మేడారానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మేడారం వెళ్లే మార్గమధ్యంలో తొలుత గట్టమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మేడారం వెళ్ళగానే వారికి ఆలయ ప్రధాన అర్చకులు మేళ వాయిద్యాలతో స్వాగతం పలికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు వారి నిలువెత్తు బంగారాన్ని సమ్మక్క సారక్కలకు సమర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు మిగతా 2లో..

# అచ్చంపేటలో భారీ అగ్నిప్రమాదం

- పాత ఇంత సామాను షాపులో ఎగిసిపడ్డ మంటలు
- ప్రధాన రహదారిపై కమ్ముకున్న పొగ
- మంటలు ఆర్పేందుకు విశ్వ ప్రయత్నాలు...
- మూడు లక్షల ఆస్తి నష్టం అయిందన్న బాధితుడు కాజా
- మంటలను అదుపులోకి తీసుకొచ్చిన ఫైర్ సిబ్బంది...

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, ఫిబ్రవరి 16:



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియం ఎదురుగా ఉన్న శ్రీశైలం - మహబూబ్నగర్ ప్రధాన రహదారి మిగతా 2లో..

## ఆ శాఖలో నాకు అందరూ..

# తెలిసినవాళ్లే..

## నాసిరకం రోడ్లేసినా.. పట్టించుకునే నాధుడే లేరా..?: గ్రామస్తులు

## అధికారుల అండతో విలేకరులకు బడా కాంట్రాక్టర్ బెదిరింపులు

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ ఫిబ్రవరి 16:

**ఆఆర్అండ్‌బి శాఖలో** పైనుండి కింది స్థాయి వరకు అందరూ నాకు బాగా తెలిసిన వారే.. ఏం చేసుకుంటారో చేసుకోండి అన్న ధీమాతో అచ్చంపేట నియోజకవర్గంలోని వంగూరు, బల్మూరు, లింగాల మండలాలలో రూ. కోట్లకు పైబడి బీటి రోడ్ల నూతన నిర్మాణ పనులు చేపట్టారు. ఈ బీటి రోడ్డు పనులను చేపడుతున్నవారు అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన ఓ బడా కాంట్రాక్టర్ కావడం విశేషం. నా నియోజకవర్గ నా ఇష్టం, ఇక్కడ, అక్కడ అందరూ నాకు తెలిసినవారే... అన్న అహంతో కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు పనులు చేపడుతున్న వాటిని ప్రజా దుర్విని

- పై స్థాయి నుండి కింది స్థాయి వరకు ఆ కాంట్రాక్టర్ గుప్పెట్లోనె?
- నూతనంగా వేసిన కన్వేర్ట్ పనులు పెచ్చులూడి పగుళ్లు వస్తున్నాయి..
- నాణ్యత లేకుండా రూ.కోట్ల బీటీ రోడ్ల పనులు
- సంబంధిత అధికారుల వివరణ కోసం ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్..



యోగంగా మారుస్తున్న వైనం.. ఇట్టి విషయంపై సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం వెనుక మతలబు ఏమిటని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కోట్ల వ్యాయంతో బీటీ రోడ్డు పనులు చేపట్టిన కొద్ది మిగతా 2లో..



# ఆ శాఖలో నాకు అందరూ తెలిసినోళ్లే?



**ఆ బడా కాంట్రాక్టర్ వాహనంలో సంబంధిత అధికారులు నూతన రోడ్ల పర్యవేక్షణ..**

నిర్మాణ పనులు పూర్తి అయిన అనంతరం హైదరాబాద్ నుండి నల్గొండ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారులు శ్రీనివాసులు, మురళి గురువారం నియోజకవర్గంలోని పర్యవేక్షించారు. నియోజకవర్గానికి సంబంధించిన అధికారులు ఆ బడా కాంట్రాక్టర్ వాహనంలో తిరుగుతూ రోడ్ల పర్యవేక్షణ చేపట్టారు. ఈ అధికారులకు వాహనాలు లేకపోవడమా......? లేకపోతే బడా కాంట్రాక్టర్ అమ్యామ్యాలకు లోబడి పని చేయడమా..... అని పలువురు ప్రశ్నిస్తున్నారు.



(మొదటిపేజీ తరువాయి..)

రోజులకే అక్కడక్కడ పెద్ద పెద్ద గుంతలు ఏర్పడిన సంఘటనలు ఆయా గ్రామాలలో దర్శనమిస్తున్నాయి.

**ఆ బడ కాంట్రాక్టర్‌కు..**

ఆ శాఖలో అందరూ తెలిసిన వారే? ఆర్అండ్బి శాఖలో పనిచేస్తున్న ఉన్నతాధికారుల నుండి కిందిస్థాయి వరకు అందరూ ఆ కాంట్రాక్టర్ కు బాగా తెలిసిన వారే? కావడం పట్ల రోడ్ల పనులు నాణ్యత లేకుండా పనులు చేపట్టడం వెనుక ఆంతర్యం ఏంటని నియోజకవర్గంలో ఉన్న ప్రజలు పలువురు చర్చించుకుంటున్నారు. కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వినియోగం చేస్తున్న విషయంపై సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడంపై ఆయా గ్రామాల, మండల ప్రజలు విమర్శిస్తున్నారు.

**కాంట్రాక్టర్ ముసుగులో విలేకరులను భయ భ్రాంతులకు గురి చేసిన వైనం..**

బీటీ రోడ్ల నిర్మాణ పనులు నాణ్యత లేకుండా అస్తవ్యస్తంగా ఉన్నాయని ఆయా మండలాల ప్రజలు గురువారం విలేకరులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని, విలేకరులు వీడియోలు, ఫోటోలు తీస్తుంటే, రోడ్డు నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ తన అతి ఉత్సాహంతో వేరే వ్యక్తితో విలేకరులు బెదిరించడానికి వీడియోలు తీయడం జరిగింది. ఇట్టి విషయం క్వాలిటి కంట్రోల్ అధికారుల ముందే వీడియోలు తీశారు. అయితే తన పనితీరు లోపం ఏడా బయటా పెడతారాన్న నేపంతో అతి ఉత్సాహం చూపుతూ విలేకరులను బెదిరింపులకు బెదిరించేందుకు ప్రయత్నించాడు. కోట్ల రూపాయలు ప్రజా దుర్వినియోగం చేస్తున్న ఇలాంటి కాంట్రాక్టర్ పనులు అప్పజెప్పితే మంచిది కాదని పలువురు అంటున్నారు.

**నూతన కల్వేటులు పెచ్చులుడుతు, పగుళ్ళు వస్తున్నాయి..**

బీటి రోడ్ల నిర్మాణ పనులతో పాటు అక్కడక్కడ కల్వేటు పనులను అదే కాంట్రాక్టర్ చేపడుతున్నారు. ఎక్కడ చూసినా నాసిరకంతో కల్వేటు పనులు చేపట్టడం వల్ల పిచ్చులూడుతూ.. పగుళ్లు వస్తున్నాయని ఆయా గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. ఇట్టి విషయం ఆయా జిల్లాల నుండి వచ్చిన బీటీ రోడ్డు పనుల క్వాలిటీ కంట్రోల్ అధికారులు స్వయంగా చూసి నివ్వరపోయారు. తక్షణమే నాసిరకంగా ఉన్న పనులను చూసి ఎక్కడెక్కడ కల్వేటు పనులు నాసిరకంగా చేపట్టారు అక్కడ తక్షణమే పనులు చేపట్టి, క్వాలిటీతో ఉండే విధంగా చూడాలని ఆ కాంట్రాక్టర్లు హెచ్చరించారు. దీనితోపాటు నియోజకవర్గంలోని పలు గ్రామాలలో బీటీ రోడ్ల పనులు చేపట్టడం జరిగింది. బీటీ రోడ్డు పనులు చేపట్టిన తర్వాత సంవత్సరం తిరగకముందే రోడ్లన్నీ గుంతల మయంగా దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి కోట్ల రూపాయలు ప్రజా దుర్వినియోగం కాకుండా ప్రజాధనాన్ని కాపాడవలసిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు.

**సంబంధిత నియోజకవర్గ అధికారులకు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్..:** నూతనంగా పనులు చేపట్టిన బీటీ రోడ్ల విషయంపై నేటి ఫోకస్ న్యూస్ వివరణ కోసం ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ రావడం జరిగింది.



## మేడారం సమ్మక్క సారమ్మలను దర్శించుకున్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి..

(మొదటిపేజీ తరువాయి..)

సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు.సమ్మక్క సారక్కల తల్లుల దర్శనం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని నా జన్మ ధన్యమైందని అన్నారు.గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వంలో జాతర ఏర్పాట్లు బ్రహ్మాండంగా జరుగుతున్నాయని ఎవరికి ఆటంకం రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాండ్ల తిరుపతి రెడ్డి,విజయ పాల్ రెడ్డి,కొడకండ్ల మండల ఇంచార్జి గంజి ప్రసాద్ రెడ్డి హనుమాడ్ల నరేందర్ రెడ్డి, కృపాకర్ రాజు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అచ్చంపేటలో భారీ అగ్నిప్రమాదం

(మొదటిపేజీ తరువాయి..)

వద్ద ఉన్న పాత సామాను స్టోర్ రూమ్ లో శుక్రవారం సాయంత్రం అనుకోకుండా భారీ ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఈ స్టోర్ రూమ్ లో చెడిపోయిన ద్విచక్ర వాహనాలు కారులు టైర్లు ఇనుప సామాను తదితర వస్తువులు ఉన్నాయి. ఒక్కసారిగా మంటలు విపరీతంగా లేవడంతో ఏం జరిగిందో అర్థం కాలేని పరిస్థితి ఏర్పడ్డది. మంటలు ఎగిసిపడుతుండడంతో పట్టణంలో పొగ విపరీతంగా కమ్ముకొని పట్టణమంతా వ్యాప్తి చెందడంతో పెద్ద ఎత్తున ప్రమాద స్థలానికి పట్టణవాసులు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న ఫైర్ ఇంజన్ అధికారులు ప్రమాద స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంతో పాత సామాను స్టోరేజ్ బాధితుడు ఖాజా మాట్లాడుతూ సుమారు మూడు లక్షల ఆస్తి నష్టం జరిగిందని వాపోయాడు. ప్రమాదం ఎలా జరిగిందో అర్థం కావడం లేదని , అనుకోకుండా షార్ట్ సర్క్యూట్ అయ్యిందా లేక ఏమైనా జరిగిందా ! ఎవరైనా చేశారా అని తెలియాల్సి ఉంది.



## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకి బహుమతుల బహుకరణ

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 16:**

మిర్యాలగూడ మండలం కిష్టాపురం గ్రామం అజ్మీరతండాలో అజ్మీర రాజు జ్ఞాపకార్థంగా నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి తనయులు యువ నాయకులు బత్తుల సాయి ప్రసన్న కుమార్ మరియు కాంగ్రెస్ నాయకులు బి.యల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.





# కేంద్ర ప్రభుత్వ కార్పోరేట్ మతతత్వ విధానాలను వ్యతిరేకిద్దాం..

## తొర్రూర్‌లో వామపక్ష కార్మిక, రైతు సంఘాల మహాప్రదర్శన






తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 16:


కేంద్ర ప్రభుత్వ కార్మిక,రైతాంగ, కార్పొరేట్ మద్దతు విధానాలను వ్యతిరేకించాలని వామపక్ష కార్మిక రైతు సంఘాల నాయకులు అన్నారు. కేంద్ర కార్మిక కర్షక సంఘాలు ఇచ్చిన దేశవాపిత కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమంలో భాగంగా శుక్రవార%శీ% తొర్రూర్ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో వామపక్ష రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి, ఆంధ్ర బ్యాంకు మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, సిపిఐ ఎంఎల్ ప్రజాపందా నాయకులు ముంజం పల్లి వీరన్న, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఆలకుంట్ల సాయలు, హెూమా బిక్షపతి స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చిన్నాల స్వామిలు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్పోరేటర్ రంగానికి ఊడిగం చేస్తూ మతతత్వ విధానాలను అనుసరిస్తూ, కార్మిక కర్షకులు లక్షలాది కుటుంబాలను బజారు పాలు చేస్తున్న ,కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వాన్ని వ్యతిరేకించాలన్నారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన రైతాంగ ,కార్మిక వర్గ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని వారు ఎద్దేవా చేశారు. వెూన పూరిత నినాదాలు తప్ప సామాన్య ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు రైతాంగ వ్యతిరేక నల్ల చట్టాలను నిరసిస్తూ దాదాపు సంవత్సరం పాటు జరిగిన రైతాంగపు పోరాటానికి తలవగ్గిన కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను అమలు చేయమని హామీ ఇచ్చింది. కానీ వాటిని పూర్తిగా ఇంతవరకు రద్దు పరచలేదు పైగా ప్రభుత్వం నిర్ణయించే రైతుల అన్ని రకాల పంటల కనీస మద్దతు ధరను భారత దేశవ్యాప్తంగా అమలు చేయటం కోసం మద్దతు ధర చట్ట%శీ% రూపం తీసుకురావాలని, రైతు సంఘాలు డిమాండ్ చేసిన ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. అలాగే ఈ దేశానికి అన్నం పెట్టే రైతాంగానికి 60 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు నెలకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వమని కోరితే ఇంతవరకు దాని అమలుకు ఏ మాత్రం ప్రయత్నాలు జరగలేదు అదేవిధంగా దేశవ్యాప్తంగా కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని అన్ని కార్మిక లకు ఈ చట్టాన్ని వర్తింపజేసే విధంగా చర్యలు తీసుకోమని కోరిన ఇంతవరకు ఆ కనీస వేతన చట్టాన్ని అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది .అలాగే కార్పోరేట్ రంగాలకు ఊడిగం చేస్తూ సహజ వనరులను మొత్తం కార్పొరేట్లకు దోచి పెట్టేలా ప్రభుత్వం ఉపయోగపడుతుందని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను వాళ్ళ చేతులకు అప్పజెప్పే విధంగా ప్రభుత్వం అవలంబిస్తున్నది కానీ రైతులు తమ డిమాండ్ల కోసం కదం తొక్కి చలో ఢిల్లీ కార్యక్రమం చేపడితే రైతాంగం మీద భాష్పవాయు ప్రయోగాలు సిమెంటు దిబ్బలతో ఢిల్లీ కార్యక్రమాన్ని విఫలం చేయటం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్న మొక్క బోని ధైర్యంతో రైతాంగం ఢిల్లీ సరిహద్దులలో తమ నిరసన కార్యక్రమాన్ని చేపడుతూనే ఉన్నారు . ఇటువంటి కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కనీస వేత చట్టా%శీ% అమలయ్యే వరకు అలాగే రైతాంగపు సమస్యల పరిష్కారం అయేంతవరకు ఐక్యమత్యంతో పోరాటాలు నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటిసి జిల్లా అధ్యక్షులు హెూమ బిక్షపతి, సిఐటియు మండల కన్వీనర్ జమ్మల శ్రీను, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు తొట్టి హరీష్, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు సోమిరెడ్డి, సాయిమల్లు, గణపురం లక్ష్మణ్ మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్, మంగళపల్లి ప్రసాద్, వెంకన్న, రాంనర్సయ్య,ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు హనుమా%శీ%డ్ల రేణుక,శోభ అరుణ శ్రీదేవి, అంగన్వాడి టీచర్స్ %డ% వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు గండి శైలజ సాంబలక్ష్మి వెంకటలక్ష్మి మనోధర, ప్రవేట్ స్కూల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు జగన్, షరీఫ్, ప్రశాంత్ , యాకూబ్ , మంగళపల్లి మల్లయ్య, ఎల్లయ్య, వీరన్న వెంకన్న ప్రభాకర్, స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గద్దల అంజయ్య, రామచందర్, మంగళపల్లి శ్యాంసుందర్ ,మంగళపల్లి మధు, గజ్జి యాకయ్య, అన్ని రంగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు హెలికాప్టర్ సేవలు

హైదరాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 16:

ఆసియా ఖండంలోనే రెండో అతిపెద్ద జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మహా జాతరను ప్రతిష్టాత్మకంగా జరుపుతోంది. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలంలోని మేడారంలో ఈనెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అత్యంత వైభవోపేతంగా ప్రారంభం కానుంది. దీనికి ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతోంది. తాజాగా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సారి హెలికాప్టర్ సేవలు అందించేందుకు ప్లాన్ చేస్తోంది. ఈ నేపథ్యంలోనే హన్మకొండ నుంచి మేడారం హెలికాప్టర్‌లో వెళ్లేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో ప్రయాణించిన వారికి ప్రత్యేక దర్శన సదుపాయం కూడా ఉంటుంది. మొక్కులు చెల్లించిన తర్వాత తిరుగు పయనం కూడా ఉంటుంది. జాతర పరిసరాలను విహంగ వీక్షణంతో ఆస్వాదించవచ్చు. గతంలో సేవలందించిన ప్రైవేటు సంస్థతోనే ఈసారి కూడా అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నట్టుగా తెలిసింది. ఫిబ్రవరి 21వ తేదీ నుంచి 25వ తేదీ వరకు సేవలు అందుబాటులో ఉండే అవకాశం ఉందని ధరల వివరాలు తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు.







## దహన సంస్కారాలకు సహాయం అందించండి

◆ మధిర ఆర్కే ఫౌండేషన్

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్ -మధిర ఫిబ్రవరి 16:



ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వికలాంగుడైన రామకృష్ణ శుక్రవారం నాడు ఉదయం అనారోగ్యంతో మరణించగా తనకు కావలసిన వారు ఎవరు లేకపోవడంతో అంత్యక్రియలకు ఆర్కే ఫౌండేషన్ వారు ఏర్పాటు చేస్తున్నారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న ఈ పరిస్థితులలో దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్నారు దయచేసి మీకు తోచినంత సహాయం అంత్యక్రియల కొరకు అందించండి.. నా అన్నగారు ఎవరు లేకపోయినా మేమున్నామంటూ అనేకమంది వృద్ధులకు వికలాంగులకు మతిస్థిమితం కోల్పోయిన వారికి తోడుగా ఉంటు ఎంతోమందికి అంత్యక్రియలు నిర్వహించిన ఆర్కే ఫౌండేషన్ వారికి మీ వంతు సహాయ సహకారం అందించండి. ఆర్కే ఫౌండేషన్-7702649709.

## నూతన ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగీ ముఖేష్ -ఎర్రుపాలెం ఫిబ్రవరి 16:



ఎర్రుపాలెం ఎస్సైగా నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సై వెంకటేష్ ని మర్యాద పురం కలిసి వృక్షప్రగుచ్ఛం అందచేయడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ మేకల రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండి ఆత్మ ప్రసాద్, రేమిడిచర్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్ల రత్న బాబు, చింతిరాల శ్రీనివాసరావు, సక్కుర్తి వెంకటేష్, మోహన్ పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న నర్సింహులపేట ఎస్సై గండ్రాతి సతీష్

తొర్రూర్ /నర్సింహులపేట (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 16:

మండల కేంద్రంలోని పడమటిగూడెం స్టేజి దగ్గర పడమటిగూడెం గ్రామానికి చెందిన ఓ బాలికకు ఫిట్స్ రావడంతో తొర్రూర్ నుండి నర్సింహులపేటకు ఎస్ఐ గండ్రాతి సతీష్ వస్తున్న క్రమంలో ఫిట్స్ ను గమనించి, తన వాహనాన్ని ఆపి తన పోలీసు వాహనంలో ఆసుపత్రికి తరలించి, మానవత్వాన్ని చాటుకున్నారు. ఎస్ఐ సతీష్.. టూ వీలర్ పై నర్సింహులపేట పోలీస్ స్టేషన్ కి వచ్చారు. అనంతరం గ్రామస్తులు ఎస్ఐ సతీష్ ను అభినందిస్తున్నారు.



# మున్నూరు కాపు సంఘం సమస్యలు పరిష్కరించాలి

- సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య తిప్పరి రాజబాబు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:**

శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసలును తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య తిప్పరి రాజబాబు ఆధ్వర్యం లో మర్యాదపూర్వకంగా కలిసి మున్నూరు కాపుల సమస్యలను వివరించారు మున్నూరు కాపు కులగణనతో పాటు మున్నూ రు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీనివాసు ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# తొర్రూర్ నూతన డిఎస్పీగా వి.సురేష్ నియామకం



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 16:** రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ అధికారుల బదిలీలో భాగంగా తొర్రూర్ పట్టణ నూతన డిఎస్పీగా వి.సురేష్ నియమితులైన సందర్భం గా శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన డీస్పీ జి. వెంకటేశ్వర బాబు హైదరాబాద్ కు బదిలీ అయ్యారు.




# ఎస్సై, ఎంపిడిఓలను కలిసిన కమ్యూనిస్టు పార్టీ నేతలు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగీ ముఖేష్ -బోనకల్లు ఫిబ్రవరి 16:**

బోనకల్ మండలానికి నూతనంగా ఎస్ఐగా కడకండ్ల మధుబాబు ఎంపిడిఓగా లకావత్ రాజు లు బాధ్యతలు స్వీకరించిన వారిని కమ్యూనిస్టు పార్టీ నేతలు సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండ కార్యదర్శి యంగల ఆనందరావు మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శాంతి భద్రతలు కాపాడడంలో, మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడలో పార్టీ పక్షాన సంపూర్ణ సహకార అందిస్తామని తెలిపారు. మండలాధికారులను కలిసిన వారిలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, మేఘ శ్రీ హాస్పటల్ ప్రముఖ వైద్యులు డి సాయికుమార్ తదితరులున్నారు.

# రైతు కష్టాలు పట్టించుకోని బిజెపి ప్రభుత్వం

## తెలంగాణ కార్మిక రైతాంగ సమాచార సంఘం అధ్యక్షులు ఎస్కే జానీ

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 16:**




కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగ ఢిల్లీలో రైతులు చేపట్టిన దీక్షకు మద్దతుగా శుక్రవారం నిర్వహించిన భారత్ బంద్ కార్యక్రమానికి తెలంగాణ కార్మిక రైతాంగ సమాచార సంక్షేమ సంఘ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కే జానీ పాషా, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు రాయల కృష్ణవేణి ల ఆధ్వర్యంలో బంద్‌కు సంఘీభావం తెలియ జేస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే జానీ మాట్లాడుతూ కార్మికులు అనేక సమస్యలపై పోరాటం చేస్తున్నారని, కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం కార్మిక హక్కులను కాలరాస్తు,వారి సంక్షేమానికి ఏ మాత్రం ఉపయోగపడక వారిని శ్రమను నిలువునా దోపిడీ చేస్తుందని విమర్శించారు. భారత్ న్యాయ సంహిత, హిట్ %డ% రన్ సెక్షన్ 106(1)(2)లని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేసి మోటర్ వాహన చట్టం 2019ని సంవరించలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికుల పిల్లలకి స్కాలర్షిప్ లు,ఇల్లు ఇళ్ల స్థలాలు,ఆరోగ్య సమస్యలు పరిష్కారం చేయకుండా చట్టాలను నిర్వీర్యం చేస్తుందని అన్నారు. పెరుగుతున్న నిత్యవసర ధరలను వెంటనే తగ్గించాలని,ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని, హమాలీ,కార్మికులు సంక్షేమ బోర్డును వెంటనే ఇవ్వాలని,విద్యా వైద్యం ప్రభుత్వమే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సాదిక్ పాషా జిల్లా అధ్యక్షులు గొర్రెపాటి చంద్రశేఖర్ జనరల్ సెక్రెటరీ జలగం రామకృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు షమీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్ మండల నాయకులు మహిళా సంఘం చల్ల ప్రతిభా రెడ్డి గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు నశించాలి

**మాడుగులపల్లి (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 16:**




దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అవ్యంబిస్తున్న కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా మాడుగుల పెల్లి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి, సి.ఐ.టి.యు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా బి.జె.పి ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తు నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చింది. దీని కారణంగా కార్మికులకు సంఘాలు పెట్టుకునే హక్కు కంపెనీలలో 8 గంటలు పని చేసే హక్కు హరించిపోతున్నాయి. దీనితో కార్మికులపై పని భారం పడుతుంది. అలాగే అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకుండా వారితో వెట్టి చాకిరి చేయించుకుంటుంది. వారిని వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. అలాగే కనీస వేతన చట్టం అమలు చేయాలి అని అన్నారు. ఇంకో వైపు దేశవ్యాప్తంగా రైతులు గత సంవత్సరం ఒక సంవత్సర కాలం పాటు చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించారు. ఆ రోజు రాతపూర్వకంగా మాట ఇవ్వమని అడిగితే ఇవ్వకుండా తాత్కాలికంగా చట్టాలను నిలిపి వేస్తున్నాను అని చెప్పి ఈ రోజు మళ్లీ ఆ చట్టాలపై బిల్లు తీసుకువచ్చే పని చేస్తున్నాడు. దానికి వ్యతిరేకంగా ఢిల్లీ నడిబొడ్డులో రైతులు ధర్నా చేయటానికి వస్తుంటే వారి ధర్నాన్ని విచ్ఛిన్నం చేయటం కోసం రోడ్డుపై మేకులు కొట్టడం భాష్పవాయువు ఉపయోగించడం జరిగింది. ఇలాంటి దుర్మార్గపు పరిపాలన మాకు వద్దు అని చెప్పి కార్మిక కర్షకులు ఐక్యమై ఈ రోజు ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పటానికి ముందుకు వస్తున్నారు. ఇదే చైతన్యంతో ఈ మత తత్వ ప్రభుత్వాన్ని గద్దె దించాలని అన్నారు. కార్యక్రమంలో డి.వై.ఎఫ్.ఐ జిల్లా నాయకులు పుల్లెంల శ్రీకర్, సి.ఐ.టి.యు మండల కన్వీనర్ ఖమ్మంపాటి పరుశురాములు, వేములపల్లి మండల వైస్ ఎంపి.పీ పాదూరి గోవర్ధన, ఆశ వర్కర్లు మనెమ్మ, కోటమ్మ, సరిత, గ్రామపంచాయతీ మండల అధ్యక్షుడు కొండేటి నరసయ్య, లక్ష్మీనరసు, రవి, రాజశేఖర్ రెడ్డి, యాదమ్మ, లక్ష్మి, మధ్యాహ్న భోజనం కార్మికురాలు లక్ష్మి, హమాలీ సంఘం నుండి పుల్లెంల రాజు, మార్గుల యాదయ్య, ఐ.ఎన్.టి.సి నాయకులు టి ఆర్.యెస్.వి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ రిసోర్స్‌పై ఫోకస్ గ్రూప్ సమావేశం

**ఉమ్మడి అమ్రాబాద్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 16**

మండల పరిధిలోని మన్ననూరు గ్రామంలో ఐసిఐసిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో వాటర్ రిసోర్స్ పై ఫోకస్ గ్రూప్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎండి రాహుప్ గారు విచ్చేసి మాట్లాడారు ఐసిఐసిఐ ఫౌండేషన్ నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాలు మానవ మనగడకు ఎంతో మేలు చేకూర్చేటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గ్రామంలో వాటర్ షెడ్ కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో శుభసూచికం అని ఆయన అన్నారు మీరే మనిషికి ప్రాణాదారం కనుక ఎంతో ముందు చూపుతోని చెరువుల మరమ్మత్తు బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్స్ మరియు ఫారం ఫండ్స్ రైతులకు ఏర్పాటు చేయడం చాలా ఉపయోగకరం అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల లకు రైన్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్స్ ఏర్పాటు చేయడం చాలా ఉపయోగం గ్రామంలో ఇటి కార్యక్రమాలు సంపూర్ణంగా చేయాలన్నారు కావున మన వంతు మనం తగిన సహాయ సహకారాలు అందించాలని అధికారులకు రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ భీముడు డాక్టర్ సుధాకర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సిద్ధార్థ లౌక్యనాదం జీ సిసి అకౌంటెంట్ జయరాజు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బాబు అలీ వెటర్నరీ అసిస్టెంట్ డాక్టర్ జానకిరామ్ ఉపాధి పని పర్యవేక్షకులు మల్లేష్ టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్ ,కృష్ణ కో ఆప్షన్ రహీం మహిళలు పార్వతమ్మ కలమ్మ రైతులు రాములు శివాజీ హనుమంతు ఐసిఐసిఐ ఫౌండేషన్ అభివృద్ధి అధికారి కొట్టం లింగస్వామి కమ్యూనిటీ ఫెసిలిటేటర్ అంతయ్య ట్రైనర్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.





# వనపర్తి డిఎస్పీగా వెంకటేశ్వరరావు

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):**

వనపర్తి డిఎస్పీగా వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా గతంలో ఇక్కడ పనిచేసే ఆనందరెడ్డి వేరే చోటికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో నారాయణపేట జిల్లా నుంచి బదిలీపై వచ్చిన వెంకటేశ్వరరావు శుక్రవారం జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం పదవి బాధ్యతలు స్వీకరించారు.